విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 08 అక్టోబరు 2025 8 పేజీలు

అయ్యో! జాగ్వర్

- తనువు చాలించిన నేస్తం
- లాంఛనాలతో ఖననం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతిలోని ఎస్వీ జులాజికల్ పార్క్ నందు దాదాపు 15 సంవత్సరాలు వయస్సు గల మగ జాగ్వార్ కుశ దురదృష్టకర మరియు అకాల మరణాన్ని

2లో

తమ్ముడి జ్ఞాపకంగా.. స్మృతి వనం

- రామ్మూర్తికి పుష్పాంజలి ఘటించిన సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర - చంద్రగిరి: తమ్ముడు స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు జ్ఞాపకార్థం అన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారావారిపల్లెలో స్మృతి వనం ఏర్పాటు చేశారు. స్వర్గీయ రామ్మూర్తి నాయుడి సాంవత్సరీకానికి మంగళవారం ఎ. రంగంపేట హెలిపాడ్ నుండి స్వగృహం చేరుకున్నారు. అనంతరం తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం, నారావారిపల్లెలోని స్వగృహం నుంచి కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన తమ్ముడు దివంగత రామ్మూర్తి నాయుడు జ్ఞాపకార్థం నిర్మించిన స్మృతి వనానికి వెళ్లారు. సాంప్రదాయపద్ధంగా రామ్మూర్తి నాయుడు ఘాట్ కి పూజలు చేసి, స్మృతి వనాన్ని ప్రారంభించారు. స్మృతి వనం నుంచి ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ అభివాదం చేస్తూ సంతాప సభ స్థలికి చేరుకున్నారు. సంతాప సభ స్థలి వద్ద ఏర్పాటు చేసిన దివంగత రామమూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి, పుష్పాంజలి ఘటించారు. సంతాప సభ నుంచి తిరిగి వినతి పత్రాలు స్వీకరిస్తూ అభిమానులను పలకరిస్తూ ఇంటిలోకి చేరుకున్నారు. మరోవైపు ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కూడా అందరితో కరచాలనం చేస్తూ, అభివాదం చేస్తూ, వినతి పత్రాలు స్వీకరిస్తూ గృహానికి చేరుకున్నారు. కార్యక్రమం అనంతరం బాబు హెలిపాడ్ చేరుకుని తిరిగి ప్రయాణమయ్యారు. హెలి ప్యాడ్ వద్ద ఘనంగా చంద్రగిరి, తిరుపతి, చిత్తూరు పూతలపట్టు, శ్రీ కాళహస్తి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, జంగాలపల్లి శ్రీనివాసులు, గురుజాల జగన్మోహన్, మురళీమోహన్, బొజ్జల సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, సాప్ చైర్మన్ రవి నాయుడు, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, పులివర్తి వినీల్, పలువురు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు.

వైభవంగా..

పౌర్ణమి గరుడసేవ

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమలలో మంగళవారం రాత్రి పౌర్ణమి సందర్భంగా గరుడ వాహన సేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షిం చారు.ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, బోర్డు సభ్యులు నరేష్, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

లైజన్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

వర్క్‌షాప్‌కు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుపతిలోని తాజ్ హోటల్ వేదికగా ఈ నెల 8,9 తేదీలలో జాతీయ సహకార మంత్రిత్వ శాఖ వర్క్ షాప్ నిర్వహణ జరగనున్నదని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి సహకార మంత్రిత్వ శాఖ తీసుకున్న వివిధ కార్యక్రమాల అమలు పై సమీక్షించడానికి త్రైమాసిక సమావేశం జరుగుతుందని, ఈ సమీక్ష సమావేశానికి జాతీయ సహకార మంత్రిత్వశాఖ సెక్రటరీ ఆశిష్ కుమార్ భుటాని ఐఏఎస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ

2లో

సింగిల్ విండో కార్యాలయానికి..

సిబ్బంది కావలెను

- నిధులు కేటాయింపు లేదు... రైతులకు రుణాలు లేవు

2లో

విశాలాంధ్ర- సత్యవేడు : సత్యవేడులో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సింగల్ విండో) నిర్వీర్యమవుతోంది.గడచిన రెండేళ్లుగా జిల్లా వ్యవసాయ పరపతి సహకార అధికారులు నిధులు కేటాయించకపోవడంతో సింగిల్ పైసా కూడా రైతులకు రుణాలు అందిన దాఖలాలు కనిపించలేదు. ముఖ్యంగా రైతులకు అవసరమైన రుణాలు మంజూరు చేయడంతో పాటు ఆయా పంట సీజన్లో ఎరువులను సబ్సిడీ ధరలపై అందించి పంట ఉత్పత్తులను పెంచాలని ఉద్దేశంతో వ్యవసాయ పరపతి సంఘాలను గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.అయితే రాను రాను వ్యవసాయ పరపతి సహకార సంఘాలు నిర్వీర్యం అవుతూ వస్తోంది. గతంలో నష్టాల బాటలో ఉన్న వ్యవసాయ పరపతి సహకార సంఘాలను లాభాల బాటలో నడుస్తున్న పరపతి సంఘాల్లో విలీనం చేశారు.

అయ్యో! జాగ్వర్

(మొదటి పేజీ తరువాయి) ప్రకటించడం తీవ్ర విచారకరం 2019లో హైదరాబాద్లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ నుండి బదిలీ అయినప్పటి నుండి ఎస్వి జూ పార్క్ లో ప్రియమైన నివాసిగా ఉన్న కుశ 7 10 2025న ఒక విషాదకరమైన ప్రమాదం తర్వాత మరణించింది జాగ్వార్ ప్రస్తుత వయస్సు దాదాపు 15 సంవత్సరాల మూడు నెలలు దానిని ఎప్పటిలాగా ఆవరణలోకి వదిలారు దురదృష్టవశాత్తు అది జంతు ఆవరణలోని ఒక చెట్టుకు చిక్కుకుపోయి చనిపోయి కనిపించింది ప్రామాణిక ప్రక్రి యకు అనుగుణంగా ఎస్వీ వెటర్నరీ విశ్వవిద్యాలయంలోని పాథాలజీ విభాగంలో నిపుణులైన పాథాలజిస్టులు పోస్టుమార్టం పరీక్ష నిర్వహించారు పోస్టార్టం నివేదికలో మరణానికి కారణం హైపర్ వాల్మీకి షాక్ మరియు ఆస్పిక్స్యా అని నిర్ధారించారు తర్వాత అన్ని ప్రోటోకాల్లను అనుసరించి జాగ్వార్ కుశ ను ఖననం చేయడం జరిగింది.

లైజన్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి) కె.విజయానంద్ ఐఏఎస్, జాయింట్ సెక్రటరీ సిద్ధార్థ్ జైన్ ఐఏఎస్, ఆంధ్ర రాష్ట్రా ఐఏఎస్ లు స్పెషల్ చీఫ్ సెక్రటరీ అగ్రికల్చర్ అండ్ సెరికల్చర్ కోఆపరేషన్, మార్కెటింగ్ బి.రాజశేఖర్ ఐఏఎస్, సహకార కమిషనర్ ఏ.బాబు ఐఏఎస్, సహకార శాఖ కార్యదర్శులు, సహకార సంఘాల రిజిస్ట్రార్ లతో సహా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి సహకార శాఖ సీనియర్ అధికారులు, కీలకమైన జాతీయ స్థాయి సహకార సంస్థల ప్రతినిధులు, సహకార శాఖ (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) అధికారులు హాజరవుతారని, రెండు రోజుల పాటు జరగనున్న జాతీయ సహకార వర్క్ షాప్ ను తిరుపతి జిల్లా యంత్రాంగం ఎలాంటి ఒడిదిడుకులు లేకుండా సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు కృషి చేయాలని ఆ ప్రకటనలో తెలియజేశారు.

సిబ్బంది కావలెను

(మొదటి పేజీ తరువాయి) అయితే సహకార పరపతి సంఘాల కార్యకలాపాలపై జిల్లా అధికారులు దృష్టి సారించకపోవడంతో వీటి లక్ష్యాలు నెరవేరడం లేదని రైతులు పలువురు ఆరోపిస్తున్నారు.పైగా ఈ కార్యాలయానికి ప్రస్తుతం సిబ్బంది కూడా ఎవరు లేరు. గతంలో ఇక్కడ సింగిల్ విండో సీఈఓగా పనిచేసిన శేఖర్ 2014లో బదిలీపై వెళ్లారు.అప్పటినుంచి ఈ పోస్టు భర్తీ కాకపోవడంతో స్థానిక డిసిసి బ్యాంకు సూపర్వైజర్లే ఇన్చార్జి బాధ్యతలను చూస్తున్నారు. దీంతోపాటు కార్యాలయంలో క్లర్కుగా పనిచేస్తున్న వాసు 2017 లో పదవి విరమణ చేశారు.అటెండర్ మనీ సైతం 2024 లో పదవి విరమణ చేయడం జరిగింది. అయితే సిబ్బంది నియామకం జరగకపోవడంతో సింగిల్ విండో కార్యాలయమే తలుపులు మూసే పరిస్థితి వచ్చింది.ప్రస్తుతం సింగల్ విండో కార్యాలయానికి సిబ్బంది కావలెను అని రైతులు పలువురు చెప్తున్నారు.సిబ్బంది లేకపోవడంతో రైతులకు ఇచ్చిన రుణాల వసూలు కూడా ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది.ఇప్పటికే రైతులకు ఇచ్చిన దాదాపు 88 లక్షల రూపాయలు రుణాలు రికవరీ పెండింగ్లో పడ్డాయి.రుణాలు వసూలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాగా మారింది. పైగా రుణాలు వసూలు ఆరు శాతం చేస్తేనే జిల్లా అధికారులు వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు నిధులను విడుదల చేస్తారు.అయితే ఇక్కడ రుణాలు రికవరీ లేకపోవడంతో గత రెండేళ్లుగా నిధులు లేక రైతులకు కొత్త రుణాలు ఇవ్వలేని పరిస్థితి దాపురించాయి.ప్రస్తుతం సత్యవేడు సింగిల్ విండో ఇన్చార్జిగా స్థానిక సెంట్రల్ బ్యాంకు సూపర్వైజర్ బాలసుబ్రమణ్యం వ్యవహరిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇటీవల సత్యవేడు సింగిల్ విండోకు ముగ్గురు సభ్యులతో ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగానే సింగిల్ విండో చైర్మన్గా వెంకట రాజులకండ్రిగ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మోహన్ బాధ్యతలు స్వీకరించారు.అయితే సింగిల్ విండోకు సంబంధించి చైర్మన్ మోహన్కు పలు సవాళ్లు ఎదురవుతున్నాయి.ఈ క్రమంలో విండో కార్యాలయంలో సిబ్బంది నియామకం,రుణాల రికవరీ,జిల్లా శాఖ నుంచి నిధులు మంజూరు వంటి వాటిపై దృష్టి సారించి వ్యవసాయం సహకార సంఘాన్ని బలోపేతం అయ్యేలా చూడడంతో పాటు కొత్త రుణాల మంజూరుకు చొరవ చూపాలని రైతులు పలువురు కోరుతున్నారు.

20నే శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం

- పలు ఆర్జిత సేవలు రద్దు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. పలు ఆర్జిత సేవలు రద్దు దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.

మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి

- డిఆర్డిఏ పిడి శ్రీదేవి పిలుపు

విశాలాంధ్ర -చిత్తూరు: మహిళల్లో ఆత్మీయ విశ్వాసాన్ని పెంపొందించే దిశగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బంది కృషి చేయాలని చిత్తూర్ డిఆర్డిఏపిడి శ్రీదేవి పిలుపునిచ్చారు. మంగళ వారం చిత్తూర్ డిఆర్డిఏ సమావేశ మందిరంలో క్షేత్రస్థాయిలోని డిఆర్డిఏ సిబ్బందికి, మండల జిల్లా సమాఖ్య ప్రతినిధులకు జెండర్ కార్యక్రమాలపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మహిళల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, అయితే సంఘాల్లో ఉన్న మహిళలకు ఆర్థిక వనరులు అందుకుంటున్న కుటుంబంలో నెలకొన్న కొన్ని వ్యక్తిగత కారణాలు కారణంగా ఈ వనరులను సక్రమంగా సద్వినియోగం కాకపోవడంతో ఆశించిన స్థాయిలో పేదరిక నిర్మూలనా లక్ష్యం నెరవేయడం లేదన్నారు. దీన్ని అధికమించాలంటే క్షేత్రస్థాయిలో కుటుంబాలు వారి వ్యక్తిగత అవసరాలు గుర్తించి వాటిని సామరస్యంగా పరిష్కరించే దిశగా కృషి చేయాల్సిందన్నారు. పేదరికాన్ని పెంచే సామాజిక సమస్యలన్నిటిని గుర్తించి వాటిని పరిష్కరించడానికి సిబ్బంది సామాజిక అజెండాను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బలమైన కుటుంబ వ్యవస్థ లేకపోతే ప్రభుత్వం అందించే పలు పథకాలను సక్రమంగా వినియోగించుకోకపోవడం మంచి నిర్ణయాలు తీసుకోకపోవడం జరుగుతుందన్నారు. దీన్ని అధికమించాలంటే మహిళల్లో నిర్ణయాత్మక శక్తిని పెంచడంతోపాటు వారి భాగస్వామ్యాన్ని పెంచి వివక్ష కు వ్యతిరేకంగా వారిని చైతన్యవంతులు చేయాల్సిందన్నారు. అప్పుడే నిజమేనా అభివృద్ధిని సాధించవచ్చునని చెప్పారు. ప్రధానంగా జిల్లా మండల సమాఖ్యలతో పాటు పాటు క్షేత్రస్థాయి సిబ్బంది కుటుంబ సమస్యలను పరిష్కరించి వారి ఆలోచన శక్తిని నైపుణ్యాలను పెంపొందించి వారి ఆర్థిక స్వాలంబనకు చొరవ చూపాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి వారు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు సహాయ సహకారాలు అందించాలన్నారు అప్పుడే సమాజం అని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. మహిళా చట్టాలు వారి హక్కుల గురించి గ్రామస్థాయిలో చర్చ జరగాలన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంతంలోని మహిళల్లో కొంతవరకు చైతన్యం వచ్చి ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకొని జీవనోపాదులు పెంచుకుంటారని తెలిపారు. సంఘాల స్థాయిలో ఉన్న సామాజిక సమస్యలను , సంఘాల కుటుంబాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అలాగే ఆరోగ్య విషయాలపై కూడా అవగాహన కల్పించాలన్నారు. మహిళ ఆరోగ్య సంరక్షణ అంశాలపై కూడా సంఘాల్లో వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఎం రవి, ఏపీఎంలు మధు, సుబ్బారెడ్డి,హేమ, పలువురు సీసీలు జిల్లా మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

కైగల్ జలపాతం వద్ద ఆర్డీవో భవాని ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండల కైగల్ జలపాతం వద్ద పర్యాటకుల నుండి అధిక రుసుములు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై ఆర్డీవో భవాని మంగళవారం అకస్మిక తనిఖీలను చేపట్టారు.జిల్లా టూరిజం ఆఫీసర్ నరేంద్ర కుమార్, మేనేజర్ పి.గౌరీ ఎం ఆర్ ఓ ఎంఎస్ ప్రసన్న కుమార్ లతో కలిసి నిర్వహించిన ఈ తనిఖీలలో భాగంగా స్థానికులు,పర్యాటకుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం కారుకు రూ.200, ద్విచక్ర వాహనాలకు రూ.50 నుండి100 రూపాయల వరకూ వసూలు చేస్తున్నట్టు వెల్లడి కాగా, పంచాయతీ అధికారుల ప్రకారం కేవలం కారుకు రూ.50, ద్విచక్ర వాహనానికి రూ.30మాత్రమే వసూలు చేయవలసి ఉన్నదని ఆర్డీవో స్పష్టం చేశారు. తదుపరి చర్యగా తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించి,తీర్థం పంచాయతీ కార్యదర్శి సురేష్, సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ తదితరుల నుండి వివరాలు తీసుకున్నారు.గతంలో వేలంపాట ద్వారా వసూలు కావలసిన రూ.10 లక్షలలో పంచాయతీకి కేవలం రూ.1 లక్ష మాత్రమే చెల్లించారనీ, 2025 మే నెల తో ఈ గడువు ముగిసిందని,అయినా గాని గేటు వసూలు చేస్తూనే ఉన్నారని సమాచారం కూడా వెలుగులోకి వచ్చింది.ఈ సందర్భంలో ఆర్డీవో భవాని మాట్లాడుతూ,ప్రజలకు అందాల్సిన పంచాయితీ వనరులను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, పర్యాటకులకు భారం కాకుండా ఇబ్బందులకు గురి చేయకుండా నిర్దేశించిన రుసుములనే తీసుకోవాలని తద్వారా, వసూలు చేసే రుసుముకు రసీదులను తూచా తప్పకుండా ఇవ్వాలని,సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేసి, వాహన రుసుములు స్పష్టంగా తెలియజేయాలని,అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగినది.

నిరుపేద గిరిజన మహిళకు న్యాయం చేయాలి

- ఋణాలకు అదిక వడ్డీలు వసూళ్లు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోరా?
- తప్పుడు సర్వే నంబర్లతో అక్రమ రిజిస్ట్రేషన్ కనపడదా?
- గిరిజనులపై దౌర్జన్యం ప్రభుత్వ అధికారులకు తెలియడం లేదా?

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గ పరిధిలోని మండలకేంద్రం చిల్లకూరు క్రిష్ణాపురం గిరిజన కాలనీ నివాసి కొమరగిరి సీతారావమ్మ కు ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిని, నిసిగ్గుగా , నిర్లజ్జగా అక్రమ సర్వే నంబరుతో , తప్పుడు రిజిస్ట్రేషన్కు పాల్పడినట్లు స్పష్టం గా ఆధారాలతో కనపడుతున్నా యేమాత్రం కనీస స్పందన లేకుండా తప్పించుకు తిరుగుతున్న రెవెన్యూ అధికారులకు నిరుపేద గిరిజన కుటుంబం భాధలు కనపడక పోవడం అత్యంత బాధాకరం మరియు దురద్రుష్టకలమరమని గిరిజన, దళిత సంఘం నాయకులు పొట్లూరి శ్రీనివాసులు, చెన్నూరు మస్తాన్ మంగళవారం చిల్లకూరు లో విలేకరులతో మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. గిరిజన మహిళ కొమరగిరి సీతారావమ్మ కు చదువు సంధ్యలు లేని విషయం గ్రహించి, తన సంతకాలను చేయించుకొని మోసానికి పాల్పడ్డారు అని ఆరోపించారు. చిల్లకూరు అరుంధతీయ వాడ సర్వే నంబరు 211తో క్రిష్ణాపురం గిరిజన కాలనీ సర్వే నంబరు 417 ఇంటిని కబ్జాకు పాల్పడ్డారు అని స్పష్టమైన ఆధారాలు తమవద్ద ఉన్నాయని తెలిపారు. దీనిపై సమగ్రమైన విచారణ జరిపించాలని సంబంధించిన అధికారులను కోరడం జరిగింది. విచారణ సక్రమంగా జరిపితే పలువురు తమ ప్రభుత్వ ఉద్యోగాలను కోల్పోయి జైలు పాలుకావడం తథ్యం అని నాయకులు కుండబద్దలు కొట్టినట్లు ప్రకటించారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలో ఉందని , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు స్థానిక శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ తప్పక గిరిజన మహిళకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం జిల్లా అధికారులను కలిసి రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- స్వయంగా ట్రాక్టర్ను నడిపిన ఎమ్మెల్యే - భారీ ర్యాలీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. మంగళవారం కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామి ఆర్చి నుండి గాండ్ల మిట్ట కూడలి వరకు రైతులు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్ స్వయంగా ట్రాక్టర్ను నడిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు రైతులకు ఎంతో మేలు కలిగిందని తమ ప్రభుత్వం ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుందన్నారు. ప్రజలకు అర్థమయ్యేలా ఫ్లెక్ కార్డులో ప్రదర్శించి తగ్గిన జీఎస్టీ గురించి వివరించారు. సూపర్ సిక్స్ లు ఇచ్చిన హామీ మేరకు ఆటో వాళ్లకు రు. 15 వేలు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజల పరిస్థితి తెలుసుకొని జీఎస్టీని తగ్గించడం ఆనంద దాయకమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉందన్నారు. రైతులు స్వచ్ఛందంగా 10 ట్రాక్టర్లతో ర్యాలీ చేపట్టడం జరిగింది. - ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ను సింగల్ విండో అధ్యక్షులు జనార్దన్ రాజు, జిల్లా సాధికారిక సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, ఎమ్మెల్యే సోదరులు వి రాజా, మోహన్ మురళి వెదురుకుప్పం, ఎంపీడీవో చంద్రమౌళి జీఎస్టీ నోడల్ అధికారి సురేష్ కుమార్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, కార్యదర్శి రాజేంద్రరెడ్డి జిడి నెల్లూరు బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు డైరెక్టర్ నాగేశ్వర రాజు పవన్ కుమార్ కేశవుల శెట్టి నోమేష్ బీగాల రమేష్ పొద్దుటూరు రాజా దాసరి గణేష్ కుప్పా రెడ్డి నడిపి రెడ్డి శ్రీనివాసులు యాదవ్ జగనాదం సోమశేఖర్ యాదవ్ రవికుమార్ మురళీమోహన్ అన్నామలై రామచంద్ర రాజు వాసుదేవ రెడ్డి సురేష్ వర్మ హేమంత్ రెడ్డి రవిరాజు సోమశేఖర్ రుక్కు బాబు ఈవో నాగరత్నమ్మ ఎపిఎం కవిత, చెంగల్రాయులు, సం దాని నీయాజ్ బిజెపి రాష్ట్ర నాయకులు వెలిగరం రాజేంద్రన్, జనసేన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్, ఆరు మండలాలకు చెందిన నాయకులు సచివాలయ సిబ్బంది వెలుగు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

పాఠశాల భవనం నిర్మాణానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పుదిపట్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరడంతో పాత భవనం స్థానంలో కొత్తగా నిర్మాణం చేయడానికి స్థానిక ఎంపీటీసీ శ్రీకాంత్ పట్టు పట్టారు.ఆ మేరకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలుమార్లు చర్చకు తీసుకురావడంతో పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని మండల పరిషత్ నిధులు నుంచి రూ 10లక్షలు మంజూరు చేస్తున్నట్టు ఎంపీపీ మూలం చంద్ర మోహన్ రెడ్డి ప్రకటించారు. అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారుల సూచనల మేరకు పాఠశాల భవనం నిర్మాణంకు అవసరమైన రూ.10 లక్షలు మంజూరు చేసి పనులు మొదలు పెట్టడానికి అవసరమైన వర్క్ ఆర్డర్ ను సంబంధిత ఎంపీటీసీ శ్రీకాంత్‌కు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో అందించారు. ఆ వర్క్ ఆర్డర్ అందించిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఉపేంద్ర రెడ్డి, కరమల వల్లీలు వున్నారు.

న్యాయమూర్తిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

ఉమ్మడి జిల్లా క్రియాశీలక కార్యదర్శి పి రాకేష్ కిరణ్ డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు:: నారాయణ వనం భారతదేశపు న్యాయ గావ్యవస్థలో అత్యున్నత పదవి అయినటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి ఒక లాయర్ చెప్పుతో దాడి చేయడానికి ప్రయత్నించడం చాలా దారుణం. వైకాపా సత్యవేడు నియోజకవర్గ ఉమ్మడి జిల్లా క్రియాశీలక కార్యదర్శి టి రాకేష్ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాకేష్ కిరణ్ స్పందిస్తూ అట్టడుగు వర్గాల ప్రజలు, వ్యక్తి ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్న కుల వివక్షత వెంటాడుతూ ఉంటుంది అనటానికి ఈరోజు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై ఒక లాయర్ ప్రత్యక్షంగా తన చెప్పుతో దాడి చేయాలన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే ఇలా జరిగితే, సాధారణ పౌరుల పరిస్థితి ఏంటని ఆయన ఆవేదన వ్యక్తపరుస్తున్నారు అంతేకాకుండా ప్రపంచం మొత్తం మీద గౌరవ పదమైన రోజురోజుకీ అంటుదుగు పోతుందని ఆయన వాపోతున్నారు ఇప్పటికైనా తెగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారి పల్లెలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సోదరుడు రామ్మూర్తి నాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా రేణిగుంట విమానాశ్రయం నందు సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ, మాజీ పార్లమెంటు సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం మర్యాదపూర్వకంగా సీఎంను కలిసి స్వాగతం పలికారు.

కార్వేటి నగరంలో ముస్లిం సోదరులచే ఎమ్మెల్యేకు సన్మానం

విశాలాంధ్ర - కార్వేటినగరం కార్వేటి నగరంలో జీఎస్టీ పై ర్యాలీకి విచ్చేసిన శాసనసభ్యులు డాక్టర్ థామస్ను ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దంక పూలన్ సాహెబ్, అబ్దుల్ రెహమాన్, దంకా నియాజ్, షేక్ సందాని, సాజిత్ భాష, షాజహాన్ ఖాన్, యాకూబ్ ఖాన్, షబ్బీర్ ఖాన్, సర్ఫుద్దీన్, ఇర్ఫాన్ భాష, కలందర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

జిఎస్టి తగ్గింపుతో అన్ని వర్గాల్లో హర్షాతిరేకాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : కేంద్ర ప్రభుత్వం వస్తు మరియు సేవల పన్నును రెండు రకాలకు తగ్గించడంతో అన్ని వర్గాల్లో హర్షాతిరేకాలు వెల్లి విరుస్తున్నట్లు జీఎస్టీ అధికారి ముక్కంటి శ్రీనివాసులు అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై పట్టణంలోని ఆర్ పి బి ఎస్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గతంలో జీఎస్టీ ఐదు రకాలుగా ఉండేది అన్నారు. ప్రస్తుతం ఆపన్నులను రెండు రకాలుగా కుదించడంతో అన్ని వర్గాలకు ఆదా అవుతున్నట్లుగా పేర్కొన్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం పన్నులు తగ్గించడం శుభ సూచికమన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, ఎంపీడీవో పెంచల శ్యామ్, ఎంఈఓ బాలయ్య, రవిచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలోని పెద్ద చెల్లాం ⁻గుంట గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం ఎంపీడీవో చంద్రశేఖర రెడ్డి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన పి సి గుంట పంచాయితీ సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి సలహాలు సూచనలు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రవికుమార్ పంచాయితీ కార్యదర్శి గణేష్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ సురేష్ బాబు ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర- సూళ్లూరు పేట: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సూళ్లూరుపేటలో వాల్మీకి జయంతి ఉత్సవాన్ని జరపడం జరిగినది. వాల్మీకి జయంతి సందర్భంగా సామాజిక సమరసత భావాన్ని సమాజంలో నెలకొల్పడం కోసం విశ్వహిందూ పరిషత్ ప్రతి సంవత్సరం వాల్మీకి జయంతి ఉత్సవాల్ని జరుగుతుంది సమాజంలో సమానత్వం కోసం పోరాటం కోసం ఈ యొక్క వాల్మీకి జయంతి నిర్వహిస్తున్నామని విశ్వహిందూ పరిషత్ సభ్యులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్మిరెడ్డి, సుంకర ప్రతిమ, శివప్రసాద్ రెడ్డి, రాధాకృష్ణన్, యారాశి గోపి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర- పుత్తూరు: బైపాస్ రోడ్డులో మంగళవారం ఆటో ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ ఓబయ్య కథనం మేరకు.. బైపాస్ రోడ్డులోని విజయా బాబు హోటల్లో నగరి మండలం చింతలపట్టెడ గ్రామానికి చెందిన డి.కె. రామస్వామి(65) సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. రామస్వామి రోడ్డు దాటుతుండగా తిరుపతి నుంచి పుత్తూరు వైపు వస్తున్న ఆటో ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. గాయపడ్డ రామస్వామిని పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం తిరుపతి రుయాకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. ఆటో డ్రైవర్ను అదుపులోకి తీసుకొని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలం నెల్లిపట్ల గ్రామపంచాయతీ బాపలనత్తంగ్రామంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా, ప్రత్యేక పూజ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు గోవిందప్ప ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగినది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ముఖ్యఅతిథి జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ మండలంలో బీసీలు ఎక్కువగా ఉన్నారని అందులోనూ వాల్మీకి కులస్తులు అధికంగా ఉన్న ఈ ప్రదేశంలో వాల్మీకి జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందని బీసీల అభివృద్ధికి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శిమొగసాల కృష్ణమూర్తి, మొగసాల రాజు,వైస్ ఎంపీపీ జై కుమార్ రెడ్డి, వార్డ్ మెంబర్ గౌస్, సర్పంచులు రమణారెడ్డి, వార్డ్ మెంబర్ తబ్బు, దేవేందర్ రెడ్డి, రత్నప్ప, మనీ, కిరణ్, హరి,డీలర్ వెంకటేష్, వెంకట ముని, నెల్లిపట్ల గ్రామ పంచాయతీలోని వైకాపా శ్రేణులు ప్రజలు నాయకుల కార్యకర్తలు, పాల్గొని సభను జయప్రదం చేయడం జరిగినది.

ఘనంగా వాల్మీకి జయంతి విగ్రహ ప్రతిష్ట



విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని ఏ కొత్తకోట గ్రామంలో మంగళవారం వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టను అత్యంత వైభవంగా నిర్వహించారు ఉదయం 6 గంటల నుండి గణపతి హోమం. చండీహోమం .వేద పండితులచే నిర్వహించారు .ఈ కార్యక్రమానికి గ్రామంలోని నల్లబై కుటుంబాలకు చెందిన వాల్మీకి సంఘ నాయకులు మహిళలు . పూజలో పాల్గొన్నారు గత కొద్ది సంవత్సరాలుగా గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్టించాలని గ్రామంలో అందరి అభిప్రాయం ఇప్పటికి కల నెరవేరిందని ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి పుంగనూరు వాల్మీకి సంఘ అధ్యక్షులు శేఖర్. ముఖ్య అతిథిగా ఆహ్వానం పలికి.గ్రామస్తులు శాలవతో సత్కరించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో జయంతి ఉత్సవాలకు పాల్గొన్నారు

ముఖ్యమంత్రికి ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర - చంద్రగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు స్వర్గీయ నారా రామమూర్తి నాయుడు 11వ నెల విస్తర కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబుకి, ఏ.రంగంపేట స్కూల్ హెలిప్యాడ్ దగ్గర తుడా ఛైర్మన్, తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా వీడ్కోలు పలికారు. సోమవారం స్వచ్ఛంద్రాలో భాగంగా తిరుపతి మున్సిపాలిటీ పొందిన స్పెషల్ అవార్డ్ గురించి తిరుపతి జిల్లా కలెక్టర్, తిరుపతి మున్సిపల్ కమిషనర్, తుడ వైస్ ఛైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వివరించారు.

అందుబాటులో లేని అగ్రికల్చర్ అసిస్టెంట్లు

- రైతులకు అందని సేవలు

విశాలాంధ్ర -వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలో ప్రస్తుతం రైతుల పరిస్థితిని పట్టించుకునేవారు లేరని రైతులు వాపోతున్నారు. రైతులకు యూరియా అందించడం కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులను సోమవారం నుండి అందించి వాటి ద్వారా యూరియా సరఫరా చేస్తామని ఏవో గౌరీ తెలిపారు. మండలంలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందంటున్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు అందుబాటులో లేనందువలన రైతులు ఉదయం నుంచి అగ్రికల్చర్ ఆఫీస్ వద్ద పడికాపులు కాస్తున్నారు. రైతులను గుర్తించి కార్డులు అందించి యూరియా సరఫరా ఎప్పుడు ఇస్తారని రైతులు ఎదురుచూస్తున్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను పట్టణంలోని మూడేప్ప సర్కిల్ నందు నియోజవర్గ వాల్మీకి అధ్యక్షులు టిడిపి నేత సుకుమార్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు ముందుగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ శ్రీరాముడి జీవిత చరిత్రను రామాయణ రూపంలో ప్రజలకు అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అన్నారు అలాంటి మహోన్నత వ్యక్తి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన జన్మదిన సందర్భంగా పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు ముఖ్యంగా నేటి పాలకులు వాల్మీకులకు రిజర్వేషన్ కల్పించి ఆదుకోవాలని ఈ జన్మదినం సందర్భంగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి నాయకులు సివిరెడ్డి పోలీస్ గిరి గంగాధర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సమీపతి యాదవ్ కోలాట రమణ బిజెపి నాయకులు ఆయుబ్ ఖాన్ సిపిఐ నాయకులు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని32 వార్డు పరిధిలో సూపర్‌మార్కెట్, టూవీలర్ షోరూం, పలు వ్యాపార దుకాణాల వద్ద ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాలతో టీడీపీ నాయకులు ప్రజలకు సూపర్ జీఎస్టీపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ 12శాతం ఉన్న జీఎస్టీ 5శాతం తగ్గడం వల్ల ప్రజలకు ఎంతో మేలు కలిగిందని తెలిపారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు మాజీ డైరెక్టర్ , యూనిట్ఇన్‌ఛార్జి పోలూరు శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నాయకులు యశ్వంత్, రేవంత్, లోకేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఏకవీర సేవా ఫౌండేషన్ అన్నదానం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: ప్రతీ ఏటా తిరుమల పాదయాత్రగా వచ్చే తమిళనాడు (చెన్నై) భక్తులైన శ్రీ మనుతిరయన్ భక్త మండలి యాత్రికులకు భక్తిపూర్వకంగా మధ్యాహ్న భోజన ప్రసాదం (అన్నదానం) కార్యక్రమం ఈ సంవత్సరం కూడా నిర్వహించారు. ప్రతాప్ స్వామి దివ్య ఆశీర్వాదాలతో, ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుచానూ రులోని కేఎస్ఆర్ కళ్యాణ మండపం వద్ద సోమవారం జరిగిన ఈ సేవా కార్యక్రమం ఐదవ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. భక్తుల పట్ల ప్రేమాభి మానంతో, సేవాభావంతో ఏకవీర సేవా ఫౌండేషన్ ఈ మహత్తర సేవా సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తోంది. ఈ పవిత్ర కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుండల గోపీనాథ్ రెడ్డి, తిరుచానూరు సర్పంచ్ రామచంద్ర రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, గంగాధర్, జేజి రెడ్డి, బ్రంహరెడ్డి తదితరులు పాల్గొని విశేషంగా సేవలందించారు. భక్తి, సేవ, సమాజహితం అనే త్రివేణి సంగమంగా ఈ సేవా కార్యక్రమం నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. లోకకల్యాణం (సమాజ హితం) అనే ప్రధాన ధ్యేయంతో ఆధ్యాత్మికతను, సేవాభావాన్ని ప్రజల్లో ప్రేరేపించడం ఏకవీర సేవా ఫౌండేషన్ యొక్క లక్ష్యమని వారు పేర్కొన్నారు.

సుప్రీం ప్రధాన న్యాయమూర్తిపై దాడి అమానుషం

- సత్యవేడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశులు యాదవ్

విశాలాంధ్ర - సత్యవేడు: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి అమానుషమని తిరుపతి జిల్లా సత్యవేడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశులు యాదవ్ అన్నారు .మంగళవారం భోజన విరామ సమయంలో సుప్రీం ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిపై స్థానిక జ్యుడీషియల్ కోర్ట్ ఎదుట న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశులు యాదవ్ మాట్లాడుతూ భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ వ్యవస్థకు రక్షకుడిగా,అధిపతిగా నిలిచే ప్రధాన న్యాయమూర్తిపై దాడి ప్రజాస్వామ్యం విలువలుపై నేరుగా జరిపిన దాడిగా చూడాల్సి ఉందన్నారు.సుప్రీం ప్రధాన్యమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయమూర్తుల తీర్పులే కీలకంగా నిరుస్తాయన్నారు. వీరిని భయ పెట్టే ప్రయత్నం చేయడం,స్వేచ్ఛా న్యాయవ్యవస్థను కూల్చే ప్రయత్నమే అన్నారు. ఇలాంటి నీతిబాహ్యమైన చర్యలపై న్యాయమూర్తులకు న్యాయవా దులు బాసటగా నిలవడమే కాక న్యాయవ్యవస్థను సంరక్షించే యోధులుగా నిలుస్తారని ఆయన స్పష్టం చేశారు.పైగా న్యాయవ్య వస్థపై గౌరవం తగ్గిన నాడు ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ కుప్పకూలి పోతాయిఅని, న్యాయ మూర్తుల స్వతంత్రతను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నా రు. ఇటువంటి చర్యలు న్యాయ వ్యవస్థ యొక్క స్వతంత్రతను, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతిస్తాయన్నారు. ప్రజలు అంతిమంగా ఆధార పడాల్సిన వ్యవస్థ న్యాయ వ్యవస్థే అని వాటికి రక్షణ లేని నాడు ప్రజాస్వామ్య వ్యవస్థలు నిర్వీర్యమ వుతాయి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక న్యాయవాదులు పిడి వెంకటేశులు(మధు),మునిచంద్రశేఖర్, జానయ్య, మునిశేఖర్, మహేష్,రాజేష్,శివానందయాదవ్,విగ్నేష్ పాల్గొన్నారు.

శుభ్రత ..పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామాలలో శుభ్రత, పరి శుభ్రత, సురక్షి ద్వారా మంచి ఆరోగ్యం కొరకు అవగాహన కల్పించాలని వైద్య అధికారి కవిత, డీఎస్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నోడల్ అధికారి జ్యోతి ఆశ కార్యకర్తల సమావేశంలో తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల మొదటి మంగళవారం ఆశ కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ కవితలు మాట్లాడుతూ ఆరోగ్యకం ౦మైన సమాజం ఏర్పాటు కావాలంటే గ్రామాలలో శుభ్రత పరిశుభ్రత సురక్షిత తాతనిర్వేటిపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయా లని కోరారు. శరీర పరిశుభ్రత ప్రతిదినము పాటిస్తూ చేతులు శుభ్రం చేసుకునే విధానాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. మహిళలు, యువత, రుతుస్రావ సమయంలో తీసుకోవలసిన శుభ్రత చర్యలు తెలియజేయాలన్నారు, సురక్షిత మరుగుదొడ్ల వాడకం శుభ్రత గురించి తెలియ చేయడం వలన కొన్ని రకాల వ్యాధులు రాకుండా నివారించవచ్చునన్నారు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం లేకుండా పేడదిబ్బలు మురికి గుంటలు లేకుండా , ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాల న్నారు. వర్షపు నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. వీటిపై గ్రామాల్లో కచ్చితంగా అవగాహన చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమ ంలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం అవకతవకలకు పాల్పడుతోంది

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: దేశంలోని స్వాతంత్ర్య సంస్థ అయిన భారత ఎన్నికల సంఘం అవకతవకలకు పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం విశాలాక్షి నగర్‌లో మంగళవారం ఓట్ చోర్ గద్దిచోడ్‌పై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణను పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆదేశాలతో, డీసీసీ అధ్యక్షుడు బాలగురవం బాబు సూచనలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాగం కల్పించిన ఓటు హక్కును నేడు ప్రజలు వినియోగించుకోలేక పోతున్నారన్నారు. ప్రజల అభిమతంమేరకు ప్రభుత్వాలు ఏర్పడే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేంద్రరెడ్డి, ఆంటోని, బద్రి, మహేష్, తరుణ్, అరుణ్, చంద్రు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఆటో కార్మికులకు ఇచ్చే వాహన మిత్ర డబ్బులు ఆంక్షలు లేకుండా అందరికీ వర్తింపచేయాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు : ఆటో కార్మికుల విజయదశమి సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రవి ఏసు లాజర్ అధ్యక్షతన విజయ దశమి వేడుకలు జరిగింది. అనంతరం ఆటో కార్మికులకు వాహనం మిత్ర డబ్బులు 15000 వేసినందుకు స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఆటో కార్మికులు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఫోటోకి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వాగతిస్తున్నాము కానీ ఆటో కార్మికులు కుటుంబ సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈరోజు ఆటో కార్మికుల సమస్యల పైన నిరంతరం ఏఐటియుసి పోరాటం చేస్తుందని అందులో భాగంగానే ఆటో కార్మికుల రవాణా రంగాన్ని ఇబ్బందిపరిచే ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 21 31ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈరోజు ప్రభుత్వం పై ఆధారపడ కుండా పీజీలు డిగ్రీలు చేసిన యువకులు ఆటోలు తోడుకొని స్వయం ఉపాధితో కుటుంబాలను పోషిస్తున్నారు అలాంటి వారికి వాళ్ల కుటుంబ సంక్షేమం కోరుతూ ఆటో వర్కర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక సందర్భాల్లో ఏఐటియుసి పోరాటం చేస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధించి పైన్లను తగ్గించి ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ తగ్గించి నామం మాత్రం ఫీజుతో ఎఫ్సీలు చేసే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి గుణ శేఖర్ వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు బాలాజీ జ్యోతి నాయుడు కృష్ణారెడ్డి సలీం శ్రీధర్ శ్రీనివాసులు గోపి కన్నయ్య ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రవి ఏసు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

- ఎంఎల్‌సి మేరిగ మురళీధర్

విశాలాంధ్ర - గూడూరు : చేగువేరా ఫౌండేషన్,రాయల్ క్రికెట్ క్లబ్ అద్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీ యమని ఎం.ఎల్.సి మేరిగ మురళీధర్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషా రెడ్డి ప్రభుత్వ స్టేడియంలో చేగువేరా ఫౌండేషన్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రెండ్ షిప్ కప్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎం.ఎల్.సి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ... క్రీడాకా రుల కోసం క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయ మన్నా రు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాల న్నారు. గెలుపోటములు సహజమని తెలిపారు.చేగువేరా ఫౌండేషన్ అద్వర్యంలో క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం అభినంద ˘నీయమని ఫౌండేషన్ వ్యవస్థాపకులు మండ్ల సురేష్ బాబును కొనియాడారు. సమావే శం అనంతరం ఎం.ఎల్.సి మేరిగ మురళీధర్, నాయకులు మనపాటి రవీంద్ర బాబు క్రికెట్ ఆడి పోటీలు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నా రు.ఈ కార్యక్రమంలో మునిగిరీష్,సురేష్ బాబు,హాకీ కోచ్ దీపక్ ఆకాష్,ఎం.రాజేష్ కుమార్,నజీర్,కిషోర్,నందవరం సుబ్బారావు పాల్గొన్నారు.

సిజెఐపై బూటు విసిరిన వారిపై చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవనం నందు ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవ్యవస్థకి రక్షణ కరువైందన్నారు అత్యున్నత న్యాయస్థానం అవమానించ బడిందని ఆందోళన వ్యక్తం చేశారు స్వయం ప్రతిపత్తి కలిగిన న్యాయ వ్యవస్థ పైన చదువుకున్న వ్యక్తులు న్యాయవాద వృత్తిలో ఉంటూ సుప్రీంకోర్టు సీజేఐ పైనే బూటు విసరడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపేట అన్నారు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన న్యాయవాదిపై రాజ ద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతున్నామన్నారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని రాజా వీధిలో ఉన్న శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో ప్రతి మంగళ వారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు ముని మోహన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు .ఈ కార్యక్ర ˘మానికి ఉభయ దాతలుగా కీర్తిశేషులు పూడి ప్రసన్న జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పూడి విజయకుమార్, సాయి తేజ్, చక్ర ధరని, భావేష్ ప్రసాద్, కార్తికేయ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

మెరుగైన వైద్యం అందించండి

-బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ వైద్యులకు సూచించారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిని మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడారు. అందుతున్న వైద్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో కూడా సంప్రదించారు. ప్రభుత్వ ఆసుపత్రికి పేదవారు మాత్రమే వస్తారని... వారికి మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని సూచించారు. సమీపంలో ఉన్న ప్రభుత్వ హాస్టల్ ను కూడా పరిశీలించారు. వంటశాలను తనిఖీ చేశారు. వంట తయారీని గమనించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. బొజ్జల బృందమ్మ వెంట టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర - పుత్తూరు : ఎన్.సి.సి వలన విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, మానసిక దృఢత్వం అలవాడతాయని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. సెప్టెంబర్ 8 (బుధవారం) నుండి సెప్టెంబర్ 17 (శుక్రవారం) వరకు హైదరాబాద్లో జరిగేటటువంటి ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్స్ (ఐ. జి. సి) శిక్షణకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు విద్యార్థిని విద్యార్థులు ఎంపికయ్యారు. తృతీయ బి. కామ్ విద్యార్థి జె. శేషాద్రి, తృతీయ బీబీఏ విద్యాభ్యాసం చేస్తున్న పి. లావణ్య, ద్వితీయ బి.ఎస్సీ విద్యాభ్యాసం చేస్తున్న పి.గీత అనే విద్యార్థిని విద్యార్థులు ఎన్సిసిలో హైదరాబాదులో సెప్టెంబర్ 8 నుంచి 17 వరకు జరగ బోయే ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్స్ ఐ.జి.సి శిక్షణకు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణం అని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి తెలిపారు.ఈ శిక్షణలో ఎంపికైనటువంటి విద్యార్థినీ విద్యార్థులు ప్రీ రిపబ్లిక్ డే క్యాంపు పి ఆర్ ఈ ఆర్డిసి లో పాల్గొంటారని .ఎన్.సి.సి అధికారి డాక్టర్ ఎం. శ్రీనివాసులు అన్నారు.ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కోటేశ్వరయ్య, ఎన్సిసి అధికారి డాక్టర్ ఎం. శ్రీనివాసులు, డాక్టర్ వి.వాసవి,, డాక్టర్ పి.వెంకటేశన్, డాక్టర్ పి. గాయత్రి తదితర అధ్యాపకులు ఐజిసి శిక్షణకు ఎంపి కైన ఎన్సిసి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడిని ఖండిస్తున్నాం

- సిపిఐ పుత్తూరు మండల కార్యదర్శి డి.మహేష్

విశాలాంధ్ర - పుత్తూరు : భారతదేశపు న్యాయ గావ్యవస్థలో అత్యున్నత పదవి అయినటు వంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి గవాయి ఒక లాయర్ చెప్పుతో దాడి చేయడానికి ప్రయత్నిం చడం చాలా దారుణం. సిపిఐ పుత్తూరు మండల కార్యదర్శి డి మహేష్ ఒక ప్రకటనలో ఈ సందర్భంగా డి.మహేష్ స్పందిస్తూ అట్టడుగు వర్గాల ప్రజలు, వ్యక్తి ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్న కుల వివక్షత వెంటాడుతూ ఉంటుంది అనటానికి ఈరోజు సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయిపై ఒక లాయర్ ప్రత్యక్షంగా తన చెప్పుతో దాడి చేయాలని ప్రయత్నించటం అనాగరికత, చదువుకున్న నిరక్షరాస్యుడు ఇంతటి అఘాయి త్యానికి పాల్పడటం దుర్మార్గం. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ దాడి రాజ్యాంగం మీద, భారత పార్లమెంట్ మీద, భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు మీద, ప్రజాస్వామ్యం మీద దాడిగా పరిగణించి, ఆ లాయర్ పై దేశద్రోహం కేసు పెట్టి బహి రంగంగా ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి, ఒక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తికే ఇలా జరిగితే, సాధారణ పౌరుడు పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.

డెహ్రాడూన్‌లో పులి శ్రీకాంత్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మాజీ సైనికులు పులి శ్రీకాంత్, కుటుంబ సభ్యులను డెహ్రాడూన్ ఆర్మీ యూనిట్ లో మంగళవారం ఘనంగా సన్మానించారు. డెహ్రాడూన్ ఆర్మీ యూనిట్ డైమండ్ సెలబ్రేషన్ లో భాగంగా దేశ రక్షణ కొరకు తమ సేవలను అందించి... ఉద్యోగ విరమణ పొందిన సైనికులు, వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. ఇందులో భాగంగా పులి శ్రీకాంత్ కుటుంబ సభ్యులను కూడా సన్మానించారు. మాజీ సైనికులు దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ చరిత్ర పుటల్లో నిలిచిపోతాయని ఈ సందర్భంగా వారు అభినందించారు. కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబాలను డెహ్రాడూన్ దగ్గరగా ఉన్న హరిద్వార్, రిషికేష్ , పుణ్యక్షేత్రాలను దర్శించడానికి ఆర్మీ యూనిట్ ఏర్పాటు చేసి వాళ్లకి సకల గౌరవం కల్పించింది. ఈ సందర్భంగా పులి శ్రీకాంత్ మాట్లాడుతూ... మాజీ సైనికులను పిలిపించి వారి సేవలను గుర్తిస్తూ ఇచ్చిన గౌరవాన్ని ఎప్పటికీ మరువలే మన్నారు. దేశ సేవకు తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులను, గురువులను ఆయన గుర్తు చేసుకున్నారు. భారత దేశ సైనికుడుగా సేవ చేయడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. మాజీ సైనికులు దేశ అభివృద్ధిలో ఎప్పుడూ ముందంజలో ఉంటారన్నారు. మాజీ సైనికులను గౌరవించిన యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ అలావత్, లెఫ్టినెంట్ కల్నల్ అజయ్ కుమార్, సుబిదార్ మేజర్ అనిల్, గ్లోరియస్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ నరసింగరావుపేట సెక్టారు పరిధిలో ఇందిరా నగర్ , మిలిటరీ కాలనీ అంగన్వాడి కేంద్రములలో పోషణ మాసం కార్యక్రమం సీ.డీ.పీ.వో. మెహబూబి, ఏ.సి.డి.పి.వో శారదాంబ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగినది . స్థానిక పదార్థములతో అనుబంధ ఆహార ప్రదర్శ నలు ఏర్పాటు చేయడమైనది. ప్రాంతీయ కూరగాయలపై ప్రధాన దృష్టి పెట్టి కూరగా యలు, ఆకుకూరలు పండించుకోమని తల్లులకు, గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి. హైమావతి, అంగన్వాడి టీచర్లు డోర్క, స్నేహలత,అరుణ కుమారి,డి. విమలమ్మ, అనురాధ, సాయి చందన, గర్భిణీలు బాలింతలు, తల్లులు,యువత, పాల్గొన్నారు.

వసతి గృహాల్లో వస్తువుల అమ్మకానికి టెండర్లు ఆహ్వానం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లాలోని వసతి గృహాలలో వినియోగం లేని వస్తువుల అమ్మకానికి టెండర్లు ఆహ్వానించబడ్డాయని జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమం సాధికారత అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయం (3వ అంతస్తు, రూమ్ నెం.309, కలెక్టరేట్, తిరుపతి) నుండి టెండర్ దరఖాస్తులు సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 10 మధ్యాహ్నం 1 గంట వరకు పొందవచ్చునని అధికారులు తెలిపారు. పూర్తి చేసిన టెండర్ ఫారములు అక్టోబర్ 10న మధ్యాహ్నం 3 గంటల లోపల సమర్పించవలసి ఉంటుందని, అదే రోజు సాయంత్రం 4 గంటలకు సంయుక్త కలెక్టర్, చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, తిరుపతి జిల్లా సమక్షంలో టెండర్లు తెరువ బడతాయని, టెండరులో పాల్గొనదలచిన వారు తప్పనిసరిగా ప్రభుత్వం సంస్థల నుండి పొందిన ఆర్డరు నకలు, ఆధార్ కార్డు, సంస్థ వివరాలను సమర్పించవలసి ఉంటుందని టెండర్‌ను రద్దు చేయడం లేదా పొడిగించడం పై పూర్తి హక్కులు సంయుక్త కలెక్టర్, చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, తిరుపతి జిల్లా వారికి ఉంటాయని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

కలెక్టర్ చేతుల మీదుగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకున్న ఇఓ

విశాలాంధ్ర – పుత్తూరు:: నారాయణ వనం నారాయణ వనం మండలం పరిధిలో నారాయణవనం మేజర్ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడికి తిరుపతి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రభుత్వం ఇలాంటి అవార్డు ఇవ్వడం గర్వంగా ఉంది. గ్రామాలు పరిశుభ్రంగా ఉండకపోతే రోగాలు జ్వరాలు ఎన్నో రకాల జబ్బులు అనారోగ్యానికి గురవయ్య పరిస్థితి ఏర్పడుతుంది కానీ ప్రజలకి ఆరోగ్యంగా ఉండాలంటే. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు రోగాలతో పోరాడుతూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచితేనే ప్రజలు ఆరోగ్యంగా హాయిగా ఉండగలరు. అలాంటి పారిశుద్ధ్య కార్మికులకు ఈ అవార్డు ఇవ్వడం కన్నా నెల జీతం పెంచి కార్మికుడు మూడు పూటలా తిండి తినగలిగితే అదే ప్రభుత్వం ఇచ్చే పెద్ద అవార్డు అవుతుంది. దయచేసి కార్మికుడు కష్టాన్ని అర్థం చేసుకుంటే అదే 10 కోట్లు అవార్డు. అని ఆనందంగానే ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో నారాయణవనం మేజర్ ఈవో టి పి షణ్ముగం గ్రామపంచాయతీ సర్పంచ్ అధికారులు సిబ్బందిలో తదితరులు పాల్గొన్నారు

శానిటేషన్ పై ఈవో విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర – పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం.శ్రీ స్వామివారి దేవస్థానం ఈవో శ్రీ పెంచల కిషోర్ దేవస్థానం పరిసరాల నందు ఈరోజు శానిటేషన్ పై విస్తృత తనిఖీలు నిర్వహించారు, అయ్యప్ప స్వాముల భక్తుల సీజన్ మొదలు కానున్నదంతో బస్టాండు, టాయిలెట్స్, మరియు స్నానపు ఘట్టాలు, తదితర ప్రాంతాలలో తిరిగి పరిశీలించడం జరిగింది, అయ్యప్ప భక్తులకు కావలసిన ఏర్పాట్లు త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా శానిటేషన్ వారికి సూచించారు, ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకటనారాయణ, ఏఈఓ ధనంజయ, ఇంజనీరింగ్ శాఖ ఏ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం

విశాలాంధ్ర – పూతలపట్టు:: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం.శ్రీ స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజ స్వామి ఆలయం నందు ఈరోజు పౌర్ణమి సందర్భంగా ఉదయం వైభవంగా స్వామి వారికి సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం జరిగింది.

తాగునీటి ట్యాంకులు క్లీనింగ్‌పై అవగాహన ఎంపీడీవో

విశాలాంధ్ర – పెద్దపంజాణి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమావేశంలో ఎంపీడీవో బాలాజి పాల్గొన్నారు. సిహెచ్ఓ కరుణాకర్, ఏఎన్ఎంలు ఎం ఎల్ హెచ్ పి లు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.పారిశుద్ధ నిర్వహణ కార్యక్రమాల పట్ల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో సమన్వయంతో పని చేయాలని ఎక్కడైనా ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులు తీసుకురావాలని, మంచినీటి ట్యాంకుల క్లీనింగు క్లోరినేషన్ త్రాగునీటి సరఫరా పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలలో క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బంది పర్యటిస్తూ ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను చేపట్టాలని, మంచినీటి నాణ్యత పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఎంపీడీవో బాలాజీ సూచించారు.

సూపర్ జీఎస్టి 2.0 అమలుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర – సూళ్లూరుపేట : స్థానిక ఎస్. వి .ఎస్. ఎస్. సి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సూళ్లూరుపేట, తిరుపతి జిల్లా, కళాశాలలో మంగళవారం కామర్స్, అర్థశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో సూపర్ సేవింగ్స్ యొక్క జీఎస్టీ అమలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఎల్. బి. శంకర్ శర్మ మాట్లాడుతూ జిఎస్టి సవరణ తర్వాత ప్రభావం, జిఎస్టి స్లాబ్స్ గురించి ఏ వస్తువులు రేటు తగ్గినవి వంటి విషయాల గురించి తెలియజేశారు. జీఎస్టీ తగ్గడం వల్ల సమాజంలో ఉన్న వినియోగదారులకు ఏ విధంగా లాభం చేకూరుతుందన్న విషయం గురించి ఉదాహరణ పూర్వకంగా వివరించారు. తర్వాత కామర్స్ అధ్యాపకులు ఈ విషయం గురించి జ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని విద్యార్థులు కు సూచించారు .వస్తు సేవలు పన్నుల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి బి.శ్రీనివాసులు, ఏ. శ్రీనివాసరావు, ఎన్. వెంకటయ్య , పీ. గిరిబాబు, ఎన్సిసి. క్యాడెట్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ: ఏడాది పాటు జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వార చేపట్టిన పనులపై సామాజిక తనిఖీలు నిర్వహించి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం బహిరంగ సభ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇన్చార్జి ఎంపీడీవో మోతి అధ్యక్షతన నిర్వహించారు.మండలంలోని 28 పంచాయతీల ఉపాధి హామీ పథకం పనుల గత 2024 ఏప్రిల్ మాసం నుండి 2025లో మార్చి వరకు, ఏ.పి.ఓ ,భానుప్రియ ఆధ్వర్యంలో చేపట్టిన పనులపై 18 వ విడత సామాజిక తనిఖీ వహించారు. ఈ పనులకు వెచ్చించిన ఆర్థిక వనరులపై సుమారు రూ. కోట్లు 7,88,93, 499 రూ తో చేపట్టిన పనుల ప్రగతిని పరిశీలించి, సామాజిక తనిఖీ బృందాలు గుర్తించిన అవకతవకలపై చర్చించారు. ఉపాధి పనులు 631పని దినాల కూలీల ఖర్చు పంచాయతీరాజ్ క్రింద చేపట్టిన 74 పనులకు మొత్తం వేరసి మెటీరియల్ తో సహా కోట్ల 7,88,93,499 రూపాయలు నిధులపై బహిరంగ సామాజిక తనిఖీలో వివరాలు వెల్లడించారు. ఇందులో భాగంగా అపరాధం రుసుము క్రింద 72000 రూపాయలు వేశారు , రికవరీ 70149 రూపాయలు వేశారు మొత్తం 1,42,149 రూ ను గుర్తించారు ప్రత్యేకంగా పుత్తేరి గ్రామంలో పాత క్షేత్ర సహాయకుడు సుధాకర్ మస్టర్ వేయడంలో కూలీల సంతకాలు అతని పెట్టడం మరియు టెక్నికల్ అసిస్టెంట్ ను తప్పుదారి పట్టించడం వారికి కారణాలతో సుధాకర్ మీద క్రిమినల్ కేసు పెట్టమని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ క్రిమినల్ కేస్ నమోదు చేయాలని ఆదేశించడం జరిగింది. కోసం మెరుపు స్థానిక సర్పంచ్, ఎంపీపీ, ఎంపీటీసీ,లు జడ్పిటిసి లను ఆహ్వానించకపోవడం పెదవి విరిచారు.

తప్పు పోయిన మహిళ

విశాలాంధ్ర – పెనుమూరు: మండలంలోని శాతంభాగం పంచా యతీ బలిజపల్లి గ్రామంలో ఉన్నటువంటి డి సౌజన్య డి గోపి దంపతుల కుమార్తె డి ఉష్శ్రీ 21 సంవత్సరాలు ఐదవ తేదీ సాయంత్రం మూడు గంటలకు ఇంటి నుండి తప్పినట్లు తల్లిదండ్రులు ఏడవ తేదీ పెనుమూరు పోలీస్ స్టేషన్ నందు తప్పు పోయిన మహిళని వారి తల్లిదండ్రులు కేసు పెట్టారు. అనంతరం పెనుమూరు ఎస్సై వెంకట నరసింహం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనుమానాస్పదంగా జీడి నెల్లూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన. దేవరాజులు కుమారుడు మధుకర్ తో వెళ్లినట్లు అనుమానంగా ఉందని అమాయక తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు.

ఘనంగా పోషణ మాసోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర – పలమనేరు : ఐసిడిఎస్ అర్బన్ సెక్టార్ లక్ష్మణ్ సింగ్ వీధిలో గల అంగన్వాడి కేంద్రం నందు మంగళవారం పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని సూపర్వైజర్ నజ్మా ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ ఉమా రాణి ముఖ్యఅతిథిగా హాజరై పోషణ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక పదార్థాలు అనుబంధ ఆహార పదార్థాలు అన్ని కలిపి ప్రదర్శనలు ,ద్వారా అక్కడ హాజరైన గర్భవతులు బాలింతలు స్థానికులకు వివరంగా తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లత, మహేశ్వరి, చిలకమ్మా, గర్భవతులు ,బాలింతలు స్థానికులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయ అధికారుల తీరు మారలేదు

మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారుల తీరు మారలేదని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుతో కలిసి ఆలయం సమీపంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన షెడ్లను వారు పరిశీలించారు. ఆలయ సొమ్ములను దుర్వినియోగం చేయడం మంచిపద్ధతి కాదన్నారు. ఎట్టకేలకు రేకుల షెడ్లు ఏర్పాటు చేయడం మంచిదే. కానీ అయితే భక్తుల కోసం ఏర్పాటు చేసిన షెడ్ లలో కార్లు ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసి వెళ్లిపోతున్నారన్నారు. లక్షలాది రూపాయలు కార్ పార్కింగ్ ద్వారా వసూలు చేస్తున్న కాంట్రాక్టర్లు దీనిపైన భక్తులకు సరైన సూచనలు చేయకడం ఆ ప్రాంతాల్లో ఆలయ అధికారులు బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి భక్తుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసినా భక్తులకు వెతలు తప్పడంలేదని వాపోయారు. నీడలో ఏమో వాహనాలు మళ్లీ ఎండలో భక్తులు అనే పరిస్థితి ఏర్పడిందన్నారు.. అధికారులు మొద్దు నిద్ర వీడి ఏసీ గదుల నుండి బయటకు వచ్చి భక్తులు వేతలను గమనించి భక్తుల కోసం ఏర్పాటు చేసిన షెడ్లలో వాహనాలు పార్కింగ్ చేయకుండా చేయాలన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర – పలమనేరు : పట్టణంలో గల వర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య అధ్యక్షతన ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు.మనిషి జీవితంలో పరివర్తన చాలా ముఖ్యమైనదని అందుకు నిదర్శనం వాల్మీకి జీవిత చరిత్రేనని తెలిపారు. ఆయన జీవిత చరిత్ర తెలుసుకోవడంలో లక్షలాదిమందికి స్ఫూర్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ రాజేష్, అధ్యాపకులు, సుబ్బయ్య నాయుడు, డాక్టర్ వెంకటేష్ బాబు, బాలాజీ, కిరణ్ బాబు, ఇంతియాజ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నకిలీకి చిరునామా జగన్ రెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: నకిలీకి చిరునామా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు అన్నారు. మంగళవారం టీడీపీనా యకులతో కలిసి ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, ములకల చెరువులో బయటపడిన కల్తీ మద్యం తయారీ కేంద్రం కేసులో మొత్తం 14 మందిని గుర్తించిన పోలీసులు ఇప్పటికే 10 మందిని అరెస్టు చేసారని, టీడీపీ నేతలు జయచంద్రా రెడ్డి, సురేంద్ర నాయుడుల ప్రమేయంపై దర్యాప్తు జరుగుతోందని, అంతకు ముందుగానే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసిఎస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముది రాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మణి, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

నియోజవర్గం వైఎస్ఆర్సిపిపార్టీ కమిటీల నియామకం

విశాలాంధ్ర – పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్! ఈ రోజు బంగారుపాళ్యం మండలం సమావేశమును నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ కుమార్ రాజా నివాసం నందునందుపార్టీ మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగినవైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామకంతం కార్యక్రమం లోపూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ..వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్ గారు ఇటీవల జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో చెప్పినట్టు పార్టీ కమిటీల నిర్మాణం, సంస్థాగతంగా బలోపేతం చేయడంపై నాయకులంతా సీరియస్‌గా దృష్టి సారించాలన్నారు.

ఆర్థిక మెరుగు కోసంసూపర్ జీఎస్టి : ఎంఇఓ ముని సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ: ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ–2.0 సంస్కరణల వల్ల దేశంలో సామాన్యులపై రూ.2 లక్షల కోట్ల భారం తగ్గడంతో ఆర్థిక మెరుగు కోసం సూపర్ జిఎస్టి రెండోవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండలంలోని నెలవాయి, బి ఎన్ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్' పేరిట జీఎస్టీపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 19వ తేదీ వరకుజీఎస్టీ–2.0 ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నదన్నారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కే రమణయ్య అధ్యక్షతన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడం ద్వారా పేద మధ్యతరగతివారులు కొనుగోలు సామర్థ్యం పెంచుకోవడం దోహదపడుతుందన్నారు మధ్యతరగతి కుటుంబాల్లో ఆనందం వెలువరుస్తుందని తెలియజేశారు దీనిపై విద్యార్థులకు తగిన జీఎస్టీ వివరాలను తెలియజేయడం తగ్గిన జిఎస్టి ద్వారా ప్రతి కుటుంబంలో సుమారు 15 వేల వరకు ఆదా ఉంటుందని తెలియజేశారు. రానున్న దీపావళి పండుగను తగ్గిన జిఎస్టి ద్వారా మరింత ఆనంద ఉత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు . అనంతరం ఈ అంశం పైన నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులు ప్రథమ బహుమతి, పి వైష్ణవి ద్వితీయ బహుమతి, సి హెచ్.యామిని తృతీయ బహుమతి, ఎం.మంజు అదేవిధంగా డ్రాయింగ్ పోటీల విజేతలు ప్రథమ బహుమతి ఎన్.యశస్విని,ద్వితీయ బహుమతి లావణ్య, తృతీయ బహుమతి ఎన్.జగన్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ సచివాలయ సిబ్బంది సునీల్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కంచర్ల

విశాలాంధ్ర – రామకుప్పం : మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ లోని ఇందిరా నగర్ కు చెందిన మైనారిటీ నాయకుడు ఆదిల్ బాషా దంపతులకు ప్రభుత్వ విప్, ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు మంగళవారం ఆదిల్ బాషా నివాసానికి విచ్చేసి నూతన దంపతులకు దుశ్శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాల దృష్ట్యా వివాహానికి రాలేకపోవడంతో నూతన దంపతులకు వారి నివాసంలో వివాహ శుభాకాంక్షలు తెలపడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ మండలాధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, మాజీ సర్పంచులు సీతాపతి, మహ్మద్ రఫీ, మెకానిక్ చాన్ బాషా, వాహిద్ సాబ్, యాసీన్ బాషా, ఆజం , ఐటీడిపి సురేష్, శంకరప్ప, మంజునాథ్, బాలు, సుబ్రి, తదితరులు పాల్గొన్నారు.

చెవిరెడ్డి విడుదల కోసం వైకాపా నేతల పూజలు

విశాలాంధ్ర – పాకాల : చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి త్వరగా బెయిల్ మంజూరు కావాలని కోరుతూపాకాల మండలం వైకాపా నేతలు మంగళవారం 516 కొబ్బరికాయలు కొట్టారు. ఓట్ల వారి పల్లి సమీపంలోని ఆనంద గిరిపై వెలసియున్న శ్రీవల్లి దేవ సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో చెవిరెడ్డి విడుదల కావాలని కోరుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరున అర్చన చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామికి 516 కొబ్బరికాయలు కొట్టి స్వామివారిని ప్రార్థించారు. ఆయన జైలులో ఆరోగ్యంగా ఉండటం పాటు త్వరగా విడుదల కావాలని సుబ్రహ్మణ్య స్వామిని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాకాల మండల వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర – కార్వేటినగరం : కార్వేటి నగరంలోని ప్రసిద్ధి చెందిన బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నారా రామ్మూర్తి నాయుడు సంవత్సరీకంలో కురుగొండ్ల

విశాలాంధ్ర – వెంకటగిరి : సీఎంనారా చంద్రబాబు తమ్ముడు రామూర్తి నాయుడు సంవత్సరీక కార్యక్రమం నారావారి పల్లిలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్, గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్, వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జస్టిస్ గవావ్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర – పాకాల : సుప్రీం కోర్టు సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ గవాన్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాకా ల మండల దళిత నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళ˘వారం పాకాలలోని అంబేద్కర్ భవన్‌లో దళిత నాయకులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమూర్తిపై దాడి క్షమించ రాని నేరమన్నారు. ఇది ప్రజాస్వామ్యం పైన జరిగిన దాడి అన్నారు. ప్రజాస్వామ్య వాదు అందరూ దళితు లుపై దాడులు ఖండించి, భారత రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు. నేటి విద్యావంతులపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కుప్పంపల్లి గ్రామానికి స్మశానం ఏర్పాటు చేయండి : సీపీఐ

విశాలాంధ్ర – వెంకటగిరి: వేంకటగిరి మండలం కుప్పంపల్లి గ్రామానికి స్మశానం ఏర్పాటు చేయాలని సీపీఐ వేంకటగిరికార్యదర్శి నరసింహులు సహాయ కార్యదర్శి సి. ముంచంద్రరా రెడ్డి డిమాండ్ చేశారు.ఏళ్లతరబడి అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఇక్కడ 400 ఓటర్లు వున్నారు. కలెక్టర్‌కు మనవి 1ఎకరా భూమి కొనుగోలు లేదా ప్రభుత్వం భూమి అయినా స్మశానం కోసం ఏర్పాటు చేయాలని కోరారు.

బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం

విశాలాంధ్ర – కార్వేటినగరం : బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమాని జిల్లా సోషల్ వెల్ఫేర్ వర్కర్ ఎంబి ఉమాదేవి అన్నారు. మంగళవారం కార్వేటినగరం పంచాయతీ చింతతోపు ఎస్టి కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. పిఓసిఎస్ఓ చట్టం గురించి వారికి వివరించారు. 18 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాతనే వివాహం జరపాలని తల్లిదండ్రులకు తెలియజేశాను. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మహిళా పోలీసులు అమృత సంత రమ్య ఏఈ శశికుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ఎంపీడీవో నోడల్ అధికారి

విశాలాంధ్ర – కార్వేటినగరం : కార్వేటి నగరానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ శాసన సభ్యులు డాక్టర్ థామస్ను కార్వేటి నగరం ఎంపీడీవో టి చంద్రమౌళి, జీఎస్టీ నోడల్ అధికారి సురేష్, తదితరులు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.

హంద్రీనీవా జలాలను పరిశీలించిన ఎంపిడిఓ

విశాలాంధ్ర–బైరెడ్డిపల్లి: మండలంలోని పెద్ద చల్లార గుంట గ్రామానికి వెళ్లే రహదారిలో ప్రవహిస్తున్న హంద్రీనీవా జలాలను ఎంపీడీవో పి.చంద్రశేఖర రెడ్డి మంగళవారం పరిశీలించారు.హంద్రీనీవా జలాలతో పెద్ద చెల్లారగుంట చెరువు నిండి ఆ నీరు పెద్ద గ్రామానికి వెళ్లే రహదారి గుండా ప్రవహిస్తూ పెద్దపురం చెరువుకు చేరుకుంటుంది. గ్రామానికి వెళ్లే రహదారిగుండా జలాలు ప్రవహిస్తుండడంతో గ్రామస్తులు గ్రామానికి చేరుకోవాలంటే ఇబ్బందికరంగా తయారయ్యిందనీ,ఈ విషయాన్ని గ్రామస్తులు ఎంపీడీవో దృష్టికి తీసుకురావడంతో మంగళవారం ఆయన పెద్దచల్లారగుంటకు వెళ్లి పరిశీలించారు.జలాలు రహదారి గుండా కాకుండా వాటిని వేరే వైపు మళ్లించడానికి ఉన్నత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ ఈ అజయ్, పంచాయతీ కార్యదర్శి గణేష్, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ సురేష్ బాబు, గ్రామస్తులు జయచంద్ర ప్రకాష్, గంగాధర్ రెడ్డి, హేమగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒకే దేశం ఒకే పన్ను విధానం

తగ్గింపులు,మినహాయింపులు భేష్:హెచ్.ఎం నాథముని రెడ్డి

విశాలాంధ్ర– కార్వేటినగరం : సెప్టెంబర్ 3నుండి ఒకే దేశం ఒకే పన్ను అమలులో తగ్గింపుల వల్ల రైతులు, విద్యావిధానం,విద్యుత్, పేద వర్గాలకు లాభదాయకమని ఈ విధానం భేష్ అంటూ డీ.ఎం.పురం ఉన్నతపాఠశాల హెచ్.ఎం నాదముని రెడ్డి తెలిపారు. వస్తు సేవల పన్ను నుండి విద్య,విద్యుత్ ను మినహాయించడం పై పాఠశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 1970 మోడిఫైడ్ వాల్యూయాడెడ్ టాక్స్ నుండి జూలై 2017 జీ.ఎస్టీ వరకు ఏ విధంగా మార్పు చెందుతూ వచ్చింది ఈ జి.ఎస్టీ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ ఎలా పరిపుష్టి చెందుతుందని విద్యార్థులకు వివరించారు. జీ.ఎస్టీ విధానం మినహాయింపు,తగ్గింపులపైవ్యాసరచన,వక్తృత్వ,చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. దేశం లోని 17రకాల టాక్స్ లను ఒకే పన్ను విధానం కిందకు వస్తాయంటూ వన్ నేషన్ వన్ టాక్స్ అంటూ రంగులతో వేసిన చిత్రపటం ఆకట్టుకుంది.కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి,మాలతి,హరి, కలైవాణి,డిల్లీ బాబు,రాములు,కిషోర్ కుమార్,రంజిత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాకేష్ కిషోర్‌ను దేశం నుండి బహిష్కరించాలి

విశాలాంధ్ర–పలమనేరు : భారతదేశ న్యాయ వ్యవస్థను అవమానించడమే కాకుండా దేశ అత్యున్నత న్యాయస్థానం జడ్జి బి.ఆర్ .గవాయ్ పై బూటు విసిరిన న్యాయవాది రాకేష్ కిషోర్ ను దేశం నుండి బహిష్కరించాలని ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డివి ముని రత్నం పేర్కొన్నారు. మంగళ వారం పట్టణంలోని మానవ హక్కుల కార్యాల యంలో ఆల్ ఇండియా బహుజన సమాజ పార్టీ ఆధ్వర్యంలో యువజన జిల్లా అధ్యక్షులు సోమరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.వి. ముని రత్నం, కార్యదర్శి మణి, మహిళా నాయకురాలు సరస్వతి, గుర్రం సుబ్రహ్మణ్యం, మాట్లాడుతూ

రాజ్యాంగ సంస్థలను అవమానపరచడం బెదిరింపులకు పాల్పడడం చూస్తుంటే సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందన్నారు. సుప్రీం కోర్ట్ న్యాయమూర్తిపై బూటు విసరడం అంటే ప్రజాస్వామ్యం రాజ్యాంగంపై,దాడి చేసినట్టేనని అలాంటి వారికి ప్రజలే గట్టి బుద్ధి చెప్పాలని కోరారు. న్యాయవాదిగా ఉండి న్యాయ స్థానంలో సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తే సహించేది లేదని, దేశం క్షమించదని నినాదాలు చేయడంలో రాకేష్ కిషోర్ నిజ స్వరూపం బయటపడిందన్నారు. రాకేష్ కిషోర్ లాంటి దుర్మార్గులను సులభముగా వదిలి పెడితే మరొకరు తయారవుతారని కిషోర్ కు కఠిన శిక్ష పడే విధంగా చొరవ చూపాలన్నారు. న్యాయ వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి, సభ్య సమాజానికి తలవొంపులు తెచ్చిన రాకేష్ కిషోర్ ను బార్ అసోసియేషన్ నుండి పూర్తిగా వైదొలిగించాలని అసోసియేషన్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాణి, మంజునాథ్, వినోద్ నారాయణ శెట్టి, సూర శ్రీనివాసులు, ఆనంద్, అమానుల్లా, లక్ష్మమ్మ, రమేష్, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

రామ్మూర్తి నాయుడుకి సంవత్సరీకంలో పోతుగుంట

విశాలాంధ్ర – పుత్తూరు : తన తమ్ముడు నారా రామమూర్తి నాయుడు ప్రథమ వర్ధంతి మంగళవారం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు నారావారిపల్లెకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణమవుతున్న ముఖ్యమంత్రిని నారావారి పల్లెలో హెలిపాడ్ వద్ద కలిసి పుష్పగుచ్చం అందించి వీడ్కోలు పలికారు.

పల్లినేని సుబ్రమణ్యం నాయుడుకి లోకేష్ నివాళులు

➪ మంత్రి రాకతో గడ్డం వారిపల్లికి

భారీగా చేరుకున్న టీడీపీ కార్యకర్తలు అభిమానులు

విశాలాంధ్ర - చంద్రగిరి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ శాఖ మంత్రి నారా లోకేష్ పనపాకం చేరుకొని డీసీఎంఎస్ ఛైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. మంత్రి లోకేష్ కు ఎంఎల్ఏ పులివర్తి నాని కార్యకర్తలను పేరుపేరునా పరిచయం చేసారు.ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ లోకేష్ ముందుకు సాగారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్, టీడీపీ సీనియర్ నాయకుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఆకస్మిక మరణంతో విషాదం లో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు.మంత్రి లోకేష్‌తో పాటు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పనపాకం పంచాయతీ, గడ్డం వారి పల్లెకు చెందిన పల్లినేని సుబ్రమణ్యం నాయుడు సెప్టెంబరు 16, 2025న అనారోగ్యంతో మృతి చెందారు. అక్టోబరు 7వ తేదీ, మంగళవారం ఉదయం 8:20గంటలకు మంత్రిలోకేష్ పనపాకంలోని సుబ్రమ ణ్యం నాయుడు స్వగృహానికి చేరుకున్నారు. సుబ్రమణ్యం నాయుడు చిత్రపటానికి మంత్రి లోకేష్, ఎమ్మెల్యేపులివర్తినాని,పులివర్తివినీల్,ముఖ్యనాయకులు పుష్పాంజలి ఘటించారు. ఆవేదనతో కుంగిపోతున్న సుబ్రమణ్యం నాయుడు కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

అమ్మవారి సేవలో ఉత్తరాది పీఠాధిపతి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని బెంగళూరు మధ్వాచార్య మూల మహా సంస్థానము శ్రీ ఉత్తరాది మఠం పీఠాధిపతి శ్రీ శ్రీ సత్యాత్మ తీర్థ స్వామి జీ మంగళవారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద ఆలయ డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బరాయుడు, ఆలయ అర్చకులు బాబు స్వామి ఆలయ మర్యాదలతో సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. పీఠాధిపతి శ్రీ పద్మావతి అమ్మవారి మూలమూర్తిని దర్శనం చేసుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు అమ్మవారి శేష వస్త్రంతో సన్మానించి వేద ఆశీర్వాదం చేశారు. అనంతరం ఆలయ అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి వస్త్రంతో సన్మానించారు.

చిత్తూరు డిపిఓ సుధాకర్ రావుకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా చిత్తూరు జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్ అందుకున్నారు.సోమవారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈక్రమంలో పారిశుధ్యం పై ప్రత్యేక సేవలు అందించిన నేపథ్యంలో రాష్ట్రంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్,ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ క్రమంలో పారిశుధ్యం పై ప్రత్యేక సేవలు అందించిన చిత్తూరు డిపిఓ సుధాకర్ రావుకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్ తో పాటు ప్రశంసా పత్రం అందించి అభినందించారు.ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా లోని ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.చిత్తూరు జిల్లా పరిధిలో పంచాయితీల పరిధిలో పారిశుధ్యం పై ప్రత్యేక దృషి సారించి ఉత్తమ సేవలు అందించినందుకు గాను డిపిఓ అవార్డ్ అందుకున్నారు.ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం

● గోవిందధామం పనులను పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, చంద్రగిరిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాప్రస్థానం (గోవింద ధామం) నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను మంత్రి లోకేష్‌కి వివరించారు. ముఖ్యంగా, ఎమ్మెల్యే నాని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాప్రస్థానం (గోవింద ధామం) నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి లోకేష్‌కు తెలిపారు. మంత్రి లోకేష్ వీక్షించేందుకు మహాప్రస్థానానికి చేరుకోగా, మంత్రి లోకేష్ కు కమిటీ అధ్యక్షుడు వీరంగారి రమేష్ రెడ్డి, సభ్యులు డాక్టర్ కెపిఎస్ వాసు, టిడిపి చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షుడు బాల, కోర్ విశ్వనాథం, జగన్మోహన్ నాయుడు, వేణు, పంచాయతీ ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఆయ నకు ఘన స్వాగతం పలికారు. శరవేగంగా జరుగుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీ లించిన మంత్రి లోకేష్, కమిటీ సభ్యులకు పలు సూచనలు, సలహాలు అందించారు. నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని మంత్రి లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా, చంద్రగిరి నియోజక వర్గ అభివృద్ధికి సంబంధించిన ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా, ఏ సమ యంలోనైనా ఫోన్ చేసి తెలియజే యవచ్చని మంత్రి లోకేష్ ఎమ్మెల్యే పులివర్తి నానికి తెలిపారు. చంద్రగిరి అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న కృషిని మంత్రి ఈ సందర్భంగా అభినందిం చారు.చంద్రగిరి నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న మహాప్రస్థానం (గోవింద ధామం) ప్రాజెక్టు పూర్తయితే అది పట్టణానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని మహాప్రస్థానం కమిటీ సభ్యులు తెలిపారు.

ఘనంగా వాల్మీకి జయంతి

- నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా, తిరుపతి స్విమ్స్ సర్కిల్‌లో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి "వాల్మీకి మహర్షి జీవిత మార్గం- తపస్సు, ధర్మం, రచనా సంపద- సమాజానికి ఆదర్శప్రాయ మైనదని, ఆయన రచించిన రామాయణం భారతీయ సాంస్కృతిక వారసత్వానికి మూలాధారంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి భరత్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖల సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి చేసిన మేలు మరువ లేనిది

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు: నాగరికత పూర్తిగా అభివృద్ధి చెందని నాటి సమాజ అభివృద్ధిలో మహర్షి వాల్మీకి రచనలు ప్రముఖ పాత్ర పోషిం చిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం వాల్మీకి జయంతి ఉత్సవాలలో భాగంగా జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వాల్మీకి చిత్ర పటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణం లాంటి అద్భుత కావ్యా న్ని రచించారని, తన రచనలతో సమాజంలో అసమానతలను తొలగించే ప్రయత్నం చేశారన్నారు. ఇటువంటి మహా పురుషుల జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించిందన్నారు. కుప్పం నియోజకవర్గంలో వాల్మీకి భవనం నిర్మాణం పూర్తి చేయడా నికి అవ సరమైన నిధులు మంజూరు చేసి త్వరలో పూర్తి చేయడానికి చర్యలు చేపడతామన్నారు. నరేగా, నాబార్డ్ నిధుల ద్వారా ఎస్.సి, ఎస్.టి, బి.సి వంటి వెనుకబడిన వర్గాలకు చెందిన కాలనీలలో మౌలిక వసతుల కల్పన అభ్యున్నతికి చర్యలు చేపట్టడం జరుగుతు ందని తెలిపారు. సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలను తొలగిం చడానికి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద , బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రబ్బానీ భాష, బీసీ సంఘం నేతలు శ్రీనివాసులు, షణ్ముగం, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ పార్టీ నాయకులు తులసిరాజన్ సతీమణి విజయలక్ష్మికి నివాళులు

విశాలాంధ్ర-రేణిగుంట : సిపిఐ పార్టీ సీనియర్ నాయ కులు తులసిరాజన్ సతీమణి విజయలక్ష్మి అనారో గ్యంతో మంగళవారం మృతి చెందారు. రేణిగుంట లోని బాలాజీనగర్‌లో వారి స్వగృహం వద్ద పలువురు సీపీఐ నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు పి.హరినాథ్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, సీపీఐ .జిల్లా కార్యవర్గ సభ్యులు జనమాల గురవయ్య, సీపీఐ స్థానిక నాయకులు మురళి తదితరలు నివాళ్ళులర్పించారు.

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది చొరవ చూపాలి: కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: భూ సమస్యలు పరిష్కరించడంలో మండల సర్వేయర్, వీఆర్వో ప్రముఖ పాత్రపోషించాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశ మందిరంలో జిల్లాలో మూడో విడత రీ సర్వే కార్యక్రమాల అమలుపై ఆర్డీవోలతో, ఎమ్మార్వోలతో, మండల సర్వేయర్ లతో, వీఆర్వోలతో, రీ సర్వే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, డిఆర్ఓ మోహన్ కుమార్ తో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి రికార్డులలో సవరణలు పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ దరఖాస్తులు సహా భూమికి సంబంధించిన సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సమావేశా లలో వచ్చిన దరఖాస్తులతో పాటు, పెండింగ్‌లో ఉన్న అన్ని మ్యుటేషన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరిం చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం వచ్చే ఏడాది మార్చి వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ల్యాండ్ సర్వే డిడి జయరాజు, ఏడి ఇన్చార్జి పి ఎస్ శాంతిరాజ్, చిత్తూరు, నగిరి, పలమనేర్, ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, మండల సర్వేలు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.